క్లుప్తంగా

సీఎం జగన్ చిత్రపటానికి ఆటో డ్రైవర్ల క్షీరాభిషేకం



కొవ్వలిలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాటి సుధాకర్, ఆటోడ్రైవర్లు

దెందులూరు: ప్రజా సంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఏటా వైఎస్సార్ వాహనమిత్ర పథకంలో ఆటో డ్రైవర్లకు నగదు జమ చేయడం తాము ఎన్నటికీ మరువలేమని కొవ్వలిలో 90 మంది ఆటో డ్రైవర్లు అన్నారు. సోమవారం కొవ్వలి నీలయ్య సెంటర్‌లో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ ఆధ్వర్యంలో 90 మంది ఆటో డ్రైవర్లు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. థాంక్యూ సీఎం సర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము ఉన్నారు.

కొత్త భవనంలోకి ఎస్టీవో కార్యాలయం

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన తర్వాత సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో పలు మండలాలను విలీనం చేసారు. ఈ క్రమంలో భీమడోలు సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలోని భీమడోలు, దెందులూరు, ద్వారకాతిరుమలకు అదనంగా ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాలు చేరాయి. దీనితో వివిధ శాఖల ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ సేవలందించాల్సి ఉంది. భీమడోలు ఎస్టీవో కార్యాలయాన్ని కొన్నేళ్లుగా అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో సిబ్బంది చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎస్టీవో ఎస్.శ్రీనివాసరావు చొరవ తీసుకుని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు మరో అద్దె భవనంలోకి మార్చుకోవాలని సూచించారు. ఎస్టీవో ఎస్.శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టిని ఉంచి అందరికీ అందుబాటులో ఉండే విధంగా భీమడోలు జంక్షన్ ప్రాంతంలోని ఉన్న మరో భవనంలోకి మార్చారు. సోమవారం ఆయన టెంకాయ కొట్టి కొత్త భవనంలోకి ప్రవేశించారు. సుమారు వెయ్యి నుంచి 1,500 మందికి ఈ ట్రెజరీ ద్వారా సేవలందించనున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు పంచకర్ల సత్యనారాయణ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నిడమర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష

నిడమర్రు: స్థానిక గాదిరాజు గోపాలకృష్ణంరాజు జెడ్పీస్కూల్లో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభిస్తారని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొని రోగులకు సేవలందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న సమావేశంలో మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గోవాలని ఆయన కోరారు.

18న ఉపాధి హామీపై సదస్సు

ఏలూరు (టూటౌన్): ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని, చట్టాన్ని పట్టణప్రాంతాల్లో అమలు చేయాలని, పని దినాలు పెంచాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 18న ఆర్ఆర్‌పేట కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి సోమవారం పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు ఎంపీ శివదాసన్ ముఖ్యఅతిథిగా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రధాన ఉపన్యాసకులుగా పాల్గొంటారని తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, కోకన్వీనర్ ఆగొల్ల వెంకట కృష్ణారావు కోరారు.

వికలాంగుల చట్టం అమలు చేయాలి

ఏలూరు (టూటౌన్): వికలాంగుల చట్టం 2016ని అమలు చేయాలని, వికలాంగుల పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు పట్టా మేరి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ నరికిమిల్లి వెంకటేశ్వర్లు, భీమడోలు మండల కార్యదర్శి నక్క రాము, ఉద్దంటు అప్పారావు, ఎస్ శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దుర్గారావు

ఏలూరు టౌన్: ఏలూరు 15వ డివిజన్ వడ్డెరగూడెంలో వడ్డెర సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం నిర్వహించారు. వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా బత్తుల దుర్గారావు 672 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. దుర్గారావు ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వడ్డెర సంఘీయుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు, 16వ డివిజన్ కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల, పార్టీ నాయకులు రమేష్ ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి భరోసా

- ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన
- జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



ఉంగుటూరు: యర్రమల్లిపాడులో జగనన్న సురక్ష వైద్యశిబిరం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



పెదపాడు: ఏపూరులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



దెందులూరు: శ్రీరామవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మందుల కిట్లు అందజేస్తున్న సర్పంచ్ కామిరెడ్డి నాని

పెదపాడు: ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోందని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని ఏపూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె చెప్పారు. అనంతరం వైద్య శిబిరానికి ఆరోగ్య శాఖ చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, సీడీపీఓ ఎం సునీల్ రాజశేఖర్, స్థాని క నాయకులు బెజవాడ శేఖర్, నాగమల్లేశ్వరరావు, బెజవాడ నర్సింహరావుతో పాటు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ వీ శివయ్య, వీఆర్వో వెంటేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యంతో ప్రజారోగ్యం భద్రం

పెదవేగి : పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. సోమవారం మండలంలోని తాళ్ళగోకవరం స్థానిక నాయకులు గుత్తా ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తాతా రమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను ఆమె పరిశీలించి, శిబిరంలో మందుల కిట్లను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, సొసైటీ చైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాద్, గుత్తా ప్రసాద్, తాహసీల్దార్‌ఎన్ నాగరాజు, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ శాంతారత్నం, సచివాలయ కార్యదర్శి, డాక్టర్లు మాధవి, భాగ్యశ్రీ, ప్రత్యూష పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో పేదలకు మేలు

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని అన్నారు. సోమవారం శ్రీరామవరం గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 468 మందికి వివిధ విభాగాల్లో వైద్య సిబ్బంది, వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను కామిరెడ్డి నాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి ఎస్ఎ కృపావరం, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, డీఎల్‌పీఓ ఏబీపీవీ లక్ష్మి, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసచౌదరి, పార్టీ నాయకులు కామిరెడ్డి బాలు, ప్రతాప్, వార్డు మెంబర్లు, వలంటీర్లు, గృహసారథులున్నారు.



భీమడోలు: శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వైద్యులకు సత్కారం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్యులు ప్రతి గ్రామ శివారు ప్రాంతాలకు వచ్చి వివిధ విభాగాల్లో వైద్యసేవలందిస్తున్న విషయం ఆదర్శనీయమని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, మండల ప్రత్యేకాధికారి ఎస్ఏ కృపావరం, దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, డీఎల్‌పీఓ ఏబీపీవీ లక్ష్మి, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు అన్నారు. సోమవారం శ్రీరామవరం గ్రామ సచివాలయంలో డాక్టర్ బీ.బెంజిమెన్, డాక్టర్ బీ. ఐశ్వర్య, డాక్టర్ జీ.రాకేష్, డాక్టర్ ఐ.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ కే.విజయ్‌భాస్కర్, వివిధ విభాగాల్లో 468 మంది గ్రామ శివారు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వైద్యసేవలందించినందుకు పూలదండలు, శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాసచౌదరి, సచివాలయ ఉద్యోగులు వైద్యులను అభినందించారు.

పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఉంగుటూరు: జగనన్న సురక్ష వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వరమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం యర్రమిల్లిపాడులో జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచి తమ్మిన శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. జిల్లాలో ఏలూరులో వైద్య కళాశాల ఏర్పాటుతో ప్రజలు ఇబ్బందులు తొలగుతాయన్నారు. రాష్ట్రం చరిత్రలో 5 మెడికల్ కాలేజీలు రావడం గొప్ప విషయమన్నారు. ఎంబీబీఎస్ వైద్యులతోపాటు ప్రత్యేక వైద్య నిపుణులు శిబిరాల్లో పాల్గొని వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగారావు, సచివాలయాల కన్వీనర్ పి. బాలకృష్ణ, తహసీల్దారు వెంకటరమణ, ఈవోపీఆర్డీ షంషుద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్ నెక్కంటి వెంకటేష్ పాల్గొన్నారు. వైద్య శిబిరం నిర్వహణను వాసుబాబు పరిశీలించారు. శిబిరంలో వైద్యులు ఎముకల స్పెషలిస్టు ఎంఎం షాలిక్ , చిన్న పిల్లల వైద్య నిపుణుడు అల్‌బత్, డా.వర్మ, డా.మానస సేవలు అందజేశారు. 305 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. యర్రమిల్లిపాడుతోపాటు కంసాలిగుంట ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

దుద్దేపూడిలో జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

భీమడోలు: దుద్దేపూడి సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సచివాలయం పరిధిలోని ఇంటింటికీ వెళ్లి వైద్య బృందాలు సర్వే చేసి కూపన్లు అందుకున్న 413 మంది వైద్య శిబిరానికి హాజరయ్యారు. వైద్యులు వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య పరిస్థితిని నమోదు చేసి ఉచితంగా మందులను అందించారు. వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేసి వారికి ఉచితంగా కళ్లజోళ్లను అందించారు. వైద్యులు శ్రీలక్ష్మి, కల్యాణి రోగులకు వైద్య పరీక్షలు చేసారు. ముందుగా నిర్వహించిన సభకు కోడూరుపాడు సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతి థిగా తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, ఈవోఆర్డీ సుందరి, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు సాంఘిక దురాచారం



భీమడోలు: కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది



గణపవరం: జల్లికాకినాడలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, పంచాయతీ సిబ్బంది

భీమడోలు: బాల్య వివాహాలు సాంఘిక దురాచారమని, వివేకంతో బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని ఏలూరు జిల్లా సచివాలయాల శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం జిల్లా సమన్వయకర్త టీఎస్ స్నేహన్ అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు సోమవారం అంబర్‌పేట సచివాలయంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేస్తే బాధ్యుతలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేస్తారని, వారికి ఒక్కొక్కరికీ రూ.లక్ష జరిమానా విధిస్తారని వివరించారు. బాల్య వివాహం జరిగితే 112 లేదా 1098 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అనంతరం బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కిషోర బాలికలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ బోయపాటి లక్ష్మి, సంక్షేమ కార్యదర్శి దేవి వరలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సమాఖ్య గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భీమడోలులో కొవ్వొత్తులతో ర్యాలీ

బాల్య వివాహాల రహిత భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరుతూ సోమవారం రాత్రి భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ, ప్రదర్శన చేసారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు భీమడోలు జంక్షన్‌లో మండల పరిధిలోని వివిధ సెక్టార్లకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు వీధుల్లో ర్యాలీ చేసారు. భీమడోలు ఐసీడీఎస్ పీవో కేవీఎస్ విజయలక్ష్మి మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు చేస్తే కఠిన శిక్షలు ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు షాహనాజ్‌బేగం, నూర్జహాన్, కవిత, రెవెన్యూ, ఎంపీడీవో సిబ్బంది, సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

గణపవరం: బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పలువురు అన్నారు. సోమవారం గణపవరం మండలం కాశిపాడు, పిప్పర, చిలకంపాడు జల్లికాకినాడలో బాల్యవివాహాల వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించారు. జల్లికాకినాడలో సర్పంచ్ బాతు నాగరాజు ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.

బాల్య వివాహాలు నిరోధానికి కృషి చేయాలి

పెదపాడు: బాల్య వివాహలు నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని ఏపూరులో బాల్యవివాహాలు నిరోధానికి అధికారులు , అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ఆమె ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, సీడీపీఓ ఎం సునీల్ రాజశేఖర్, స్థానిక సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, నాయకులు బెజవాడ శేఖర్, నాగేమల్లేశ్వరావు, చోడగిరి భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి నవరత్నాలు దోహదం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఉంగుటూరులో గడపగడపకు మన ప్రభుత్వం



ఉంగుటూరులో మహిళలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: జగనన్న ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్నాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం ఉంగుటూరులో 208వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే వాసుబాబు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, ఆయన అనేక పథకాలు అమలు చేస్తూ వారికి అండగా నిలిచి భరోసా కల్పించారని అన్నారు. ఉంగుటూరులో మిగిలిన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉంగుటూరు గ్రామస్తులు ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు అందుకున్నారని వాసుబాబు వివరించారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికలలో ప్రజలు మద్దతుగా నిలవాలని వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, బీసీ నాయకుడు కొరిపల్లి శ్రీను, వీవర్సు జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యానారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ పి.బాలకృష్ణ, ఎంపీటీసీ- 2 సభ్యుడు సందక రాంబాబు, నాయకులు సయ్యద్‌బాజి, రంగు వేంకటేశ్వరరావు, పిళ్ళా రామకృష్ణ, అడపా శ్రీను, పొత్తూరి శ్రీనివాసరాజు, వామిశెట్టి పరమేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, ఆర్ఐ శ్రీనివాసరావు, హౌసింగు ఏఈ సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి విజయ్, వీఆర్వో కిరణ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీపురం, సీతారామనగరంలో 'గడపగడపకు'

భీమడోలు: కోరుకొల్లు సచివాలయం పరిధిలో లక్ష్మీపురం, సీతారామనగరం (కాలింగుపేట) గ్రామాల్లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైసీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నాలుగున్నర ఏళ్లుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి లబ్ధి పత్రాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ధాన్యం అనధికార కొనుగోళ్లను అడ్డుకుంటాం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి రవికుమార్

గణపవరం: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం తరలించే వాహనాలకు జీపీఎస్ అమర్చినట్టు దీని ద్వారా ధాన్యం అనధికార కొనుగోళ్లు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని జిల్లా సహకార అధికారి రవికుమార్ తెలిపారు. సోమవారం గణపవరం కన్యకాపరమేశ్వరి వర్తక సంఘ భవనంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై ఆర్‌బీకే, వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతిలో మోసపోకుండా, రైతులకు మద్దతు ధర చెల్లించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శివరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ టీఏ, డీఈవో, వీఏఏ, వీఆర్‌వోలు తమ విధి విధానాలు పూర్తిగా తెలుసుకుని, బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా సాంకేతిక సహాయకుని పాత్ర చాలా ప్రముఖమైనది అన్నారు. జిల్లా వ్యవసాయ అధి కారి జెడ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలులో ఎఫ్‌టీవో కోసం రైతుల వేలిముద్రలు అవసరమని, అందువల్ల ధాన్యం విక్రయించే రైతు తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేలిముద్ర వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పమ్మి లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సొసైటీల కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కరుణించు తల్లీ..కనకదుర్గ

భీమడోలు: మండలంలోని భీమడోలు, గుండుగొలను, కురెళ్లగూడెం, పూళ్ల, ఎంఎంపురం, నరేడ్లగూడెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో అమ్మవార్లకు సోమవారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గుండుగొలనులో భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పూళ్ల, ఎంఎం పురం గ్రామాల ఇలువేల్పు భవానమ్మ తల్లి గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఉంగుటూరు శివాలయంలో

ఉంగుటూరు: స్థానిక భీమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని చల్లాలమ్మ ఆలయంలో ఉత్సవ కమిటీ చైర్మన్ దూసనపూడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు. చేబ్రోలు, నారాయణపురం, కైకరం ఆలయాల్లో అమ్మవారికి పూజలు చేస్తున్నారు.



భీమడోలు: గుండుగొలనులో అన్నపూర్ణాదేవి అవతారంలో భ్రమరాంబికా దేవి



భీమడోలు: పూళ్ల, ఎంఎంపురం గ్రామాల ఇలవేల్పు భవానమ్మ తల్లి

పాటెమ్మ తల్లి ఆలయంలో పూజలు

దెందులూరు: చల్లచింతలపూడి శివారులోని పాటెమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు, ఆలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ చైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు, పెరుగ్గూడెం మాజీ సర్పంచ్ హేమలత, అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లచింతలపూడితో పాటు సమీప గ్రామ శివారు ప్రజలు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి సారె సమర్పణ

దెందులూరు: దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోపన్నపాలెం కనకదుర్గమ్మ వారి ఆలయంలో మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, ఎంపీటీసీ ఏనుగు అంజలి ప్రసాద్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేషాలంకరణ చేశారు. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తోట రామకృష్ణ, ఏనుగు అచ్చారావు, జోజిబాబు, చినవెంకన్న, సర్పంచ్ కోటీ నాగమల్లేశ్వరి కుమార్, మోదుగు నాగలింగేశ్వరరావు అమ్మవారికి పూజలు నిర్వహించారు. విజయవాడలో కనకదుర్గమ్మవారికి ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి సోమవారం బోర్డు డైరెక్టర్లతో కలిసి అమ్మవారికి సారె సమర్పించి, పూజల్లో పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెదపాడు: మండలంలోని ఏపూరు గ్రామంలోని మద్దిరావమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ వారిని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, బీసీ సెల్ అధ్యక్షుడు ప్రసాదరావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బెజవాడ శేఖర్, గుణుపూరు మహేష్ పాల్గొన్నారు.



ఉంగుటూరు: శివాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పెదపాడు: ఏపూరు మద్దిరావమ్మ ఆలయం వద్ద పూజ చేస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులు

బాల్యవివాహాలను అరికట్టాలి

పెదవేగి : బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జీ ఆర్ మనోజ్, ఎంఈఓ పాల్గొన్నారు.